

# రోజులు మారాలా!

రాజ్యలక్ష్మి కొలాడ్కర్

"అమ్మా! నాకేం తోచట్లేదమ్మా" గారాలు పోతూ తల్లి భుజాలు పట్టి కుదుపుతూ అంది సునీత.

"తోచకపోతే తూర్పు తిరిగి దణ్ణం పెట్టవే!. పద్దెనిమిదేళ్లొచ్చినా పాపాయిలా విసిగిస్తావు. ఇందాకట్నుంచీ చూస్తున్నాను నిప్పులు తొక్కిన కోతిలా వెధవ గంతులూ నూవ్వూను!" బియ్యం ఏరుతున్న జయమ్మ విసుగ్గా కూతురి చేతులు తీసేసింది.

"మరేం చెయ్యమంటావు? ప్రొద్దస్తమానం ఇంట్లో కూర్చోవాలంటే చచ్చేంత బోర్‌గావుంది. నువ్వేమో ఇల్లు కదలవు. ఒక్కత్తినీ నన్నువెళ్ళనియ్యవు!"

"ఇంతకీ ఎక్కడికి వెళ్తానంటావు?"

"కమల పెద్దమ్మ గారింటికెళ్తానమ్మా" ఆశగా అడిగింది

ఇప్పుడు నాలుగ్గంట లయింది. ఎప్పుడు వెళ్ళి ఎప్పుడు వస్తావు? చీకటి పడ్డాక ఒక్కదానివీ ఎలా వస్తావే?"

"ప్రసాదుని తోడు రమ్మంటాను లేమ్మా!"

బియ్యం చేట తీసుకుని వంటింట్లోకి వెళ్ళబోతున్న జయమ్మ చప్పున వెనక్కి తిరిగి తీక్షణంగా అంది. "సునీ! నువు పెద్ద దానివయ్యావు. ప్రసాదు నీకు పెద్దమ్మ కొడుకని లోకానికి తెలియదు. పెళ్లి కావలసిన పిల్లవి. ప్రసాదుతో వీధులు పట్టుకుని తిరగటం, చనువుగా వుండటం మానుకోవాలి నువ్వింక!"

సునీత ముద్దు ముఖం చిన్న బోయింది. "ఈ మహా పట్టణంలో అందరికీ మన సంగతే కావాలన్నట్లు మాట్లాడుతావమ్మా".

చిన్నబోయిన చిన్నారి కూతురి ముఖం చూడగానే జయమ్మ మనసు కరిగి పోయింది. "పోన్లే! వెళ్ళి త్వరగా వచ్చేయ్.

ఎంత త్వరగా ముడుచుకుందో అంత త్వరగా విప్పారింది సునీత మొఖం. త్వరత్వరగా తయారై బయల్దేరింది.

తలు పేస్తు గొణుక్కుంది జయమ్మ " ఈ పిల్లకి శెలవు లెప్పుడయి పోతాయో దేవుడా!"

* * * *

జయ కమల అన్న దమ్ముల పిల్లలు. పల్లెలో పుట్టి పెరిగారు. ఉమ్మడి కుటుంబం కారణంగా స్వంత అక్క చెల్లెళ్ళలా మసులుకునే వారు. ఇద్దరికీ ఒకేసారి పెళ్ళిళ్ళయ్యాయి. తోడల్లుళ్ళిద్దరూ సమ భాగాలతో విశాఖపట్నంలో బియ్యం వ్యాపారం మొదలు పెట్టారు. ఇద్దరికీ సరిపడ పెద్ద ఇల్లెక్కడ దొరకలేదు. జయ కుటుంబం డాబా గార్డెన్స్ లోను, కమల కుటుంబం మహారాణి పేటలోనూ స్థిర పడ్డారు. వ్యాపారం మాత్రం కలిసే! జయకి ఒక కొడుకూ కూతురు. కమలకి ప్రసాదు ఏకైక సంతానం. సునీతకి పదేళ్ళ వయస్సులో జయ భర్త హఠాత్తుగా మరణించారు. జయ జయమ్మ అయింది. కమల భర్త శ్రీనివాసరావు మంచి మనిషి. తోడల్లుడు పోయినా మరదల్ని మోసం చెయ్యలేదు. వ్యాపారం తనొక్కడే నిర్వహిస్తున్నా జయమ్మకి న్యాయంగా చెంద వలసిన ఆదాయం క్రమం తప్పకుండా ఇవ్వటమే కాకుండా అన్ని విధాలా అండగా నిలబడ్డాడు.

జయ కొడుకు రమేష్, కమల కొడుకు ప్రసాద్ ఒక వయసు వాళ్ళు. సునీత వాళ్ళిద్దరి కన్నా నాలుగేళ్ళు చిన్నది. రమేష్‌కి చెల్లెల్తో ఆడుకోవటం చిన్న తనంగా వుండేది. ప్రసాదు మాత్రం ఎప్పుడొచ్చినా సునీతని బాగా ముద్దు చేసి ఆడుకునే వాడు. దీని వల్ల సునీతకి చిన్నప్పటు నుంచి స్వంత అన్న రమేష్‌తో కంటే ప్రసాద్‌తో చనువెక్కువ. రమేష్ బి.కాం., పూర్తి చేసి యమ్.బి.ఎ., చదవటానికెళ్తే ప్రసాద్ మేరైన్ ఇంజనీరింగ్ చదివి ఈ మధ్యనే డాక్ యార్డులో ఉద్యోగస్తుడు కూడా అయ్యాడు.

* * * *

పెద్దమ్మ గారింటి కెళ్ళగానే సునీత కళ్ళు ఆత్రంగా ప్రసాదు కోసం వెతికాయి. "ప్రసాదింకా రాలేదా పెద్దమ్మా" నిరాశగా అడిగింది సునీత.

"వస్తాడు లేవే! వాడితో తప్ప ఇంకెవళ్ళతో నీకు చెప్పటానికి కబుర్లే రావేమే? అమ్మేం

**ప్రసాద్ చెప్పింది వింటూ మూగపోవడం ఈసారి సునీత వంతయింది. ఆమె మొహంలో భయం సందేహం, సంఘర్షణ కలగాపులగంగా కదలాడుతున్నాయి. ఆమె చెయ్యి మీద చెయ్యి వేస్తూ వివరగా అన్నాడు — నీ మనసేమిటో**

అతుక్కు పోయి వున్నాయి.

ప్రసాదు రాగానే ఒక్కంగలో అతని పక్కకి చేరింది. "ఇంత ఆలస్యంగానా ఇంటికి రావటం! ఎక్కడ పెత్తనాలు చేస్తున్నావు ఇంతసేపూ?"

సునీత చెవి పట్టుకున్నాడు ప్రసాదు "కాళిక! గుమ్మంలో అడుగుపెట్టగానే సాధిస్తున్నావు"

"చూడు పెద్దమ్మా! ఇంత సేపు ఈ మహాను భావుడి కోసం ఎదురు చూస్తు




చేస్తుంది?"

కమలమ్మ అడిగిన ప్రశ్నలకి నోర, సమాధానం చెప్తుంటే కళ్ళు వీధి గుమ్మానికి

కూర్చుంటే, కాళిక శూర్పణఖ అని ఎలా అంటున్నాడో!" ఫిర్యాదు చేస్తూనే ప్రసాదు చేతి మీద గట్టిగా గిచ్చింది.

"రాక్షసీ!" సునీత చెవి వదిలేసి సోఫాలో కూలబడ్డాడు. అతని పక్కనే సునీత గంటన్నర సేపు ఇద్దరి నవ్వులూ, కబుర్లు చిలిపి కజ్జాలతో ఇంట్లో సందడి జల్లులా కురిసింది.

చీకటి చిక్కబడుతుంటే అయిష్టంగా లేచింది. సునీత "పెద్దమ్మా! నేను వెళ్తున్నాను. ప్రసాదు! తోడు రావా! ఒక్కత్తినే వెళ్తే మా అమ్మ కొడ్తుంది కూడ!"

"ఓహో! రాచ పీనుగ తోడు లేకుండా కదలదు కాబోలు. పిన్ని అనవసరంగా బయపడ్తుంది. నీ లాంటి కాళికను ఎత్తికెళ్ళటానికి ఎన్ని గుండెలుండాలి!" ప్రసాదు మాటలు పూర్తి కాకుండానే అతని నెత్తి మీద మొట్టికాయ పడింది.

వీధిలో పడగానే అన్నాడు ప్రసాదు "నడిచి వెళ్దాం! బస్సులో అయితే నువ్వొ చివర నేనీ చివర ఈసురో మంటూ నిలబడాలి"

సంతోషంగా ఒప్పుకుంది సునీత. దారిపోడుగునా కబుర్లతో అసలు నడిచి నట్లే అన్పించలేదు. గుమ్మంలోనే ఎదురు చూస్తోంది జయమ్మ! తల్లిని చూడగానే ప్రసాదు చెయ్యి వదిలేసింది సునీత.

అయిదు నిమిషాలు కూర్చుని లేచాడు ప్రసాదు. తల్లి వెనుకగా నుంచుని అతనికి సైగ చేసింది సునీత.

"పిన్నీ! నీకు చెప్పటం మరిచి పోయాను. రేపు సునీత నేను సినిమాకెళ్దామను కొంటున్నాము. సినిమా అయ్యాక సునీతని నేను దిగబెడ్తాను సరేనా?"

జయమ్మ సునీత వైపు వురిమి వురిమి చూసింది. సునీత ఎటో చూస్తోంది. ప్రసాద్ వెళ్లగానే జయమ్మ కుతురి మీద విరచుకు పడింది. సునీతకి తల్లి మాటలు ఒక్కడి కూడా చెవికెక్కలేదు.

* * * *

శెలవులయి పోయాయి. పెద్దమ్మ గారింటికి తరచూ వెళ్ళటానికి తీరిక చిక్కటం లేదని సునీత దిగులు. ప్రసాదు అప్పుడప్పుడూ వచ్చినా తల్లి ముందు స్నేహంగా కబుర్లు చెప్తే కోప్పడ్తుంది.

ఒకరోజు సునీత కాలేజి వదిలే సమయానికి ప్రసాదు కాలేజీ గేటు దగ్గర ఆమె కోసం ఎదురు చూస్తున్నాడు. సునీత ముఖం ఒక్కసారి విచ్చుకుంది "ఏమిటి కబుర్లు? ఇలా దయచేశావు?" ప్రసాదుని చూడగానే ఫ్రెండ్స్ సంగతి మరిచి పోయి అతని తో పాటు నడవ సాగింది.

"లైఫ్ మరీ రొటీన్‌గా అయిపోతోంది సునీత రేపు నేను శెలవు పెడ్తాను. నువు కాలేజీ ఎగ్గొట్టెయ్. స్కూటర్ మీద "భీమ్లీ" ఏళ్దాం.


"నా కయితే అభ్యంతరం లేదు. కానీ అమ్మ ఒప్పుకోదు ప్రసాద్" సంశయంగా అంది సునీత.

"పిన్నికి చెప్పకు. సాయంత్రానికల్లా వచ్చేద్దాం." ఒక్క క్షణం సందేహించి తలాడించింది.

* * * *

స్కూటర్ తారు రోడ్డు మీద భీమ్లీ వైపు పరుగులు పెడ్తుంది. రోడ్డుకి ఒక వైపు ఎగిసి పడే సముద్రం. మరో వైపు పచ్చని మొక్కలతో చిన్న కొండలు. సున్నీత హృదయం మబ్బుల్ని చూసిన

సెలక్షన్






లేఖ

రేడియోకి ఓ అభిమాని ఉత్తరం.

'మీ కార్య క్రమాలలో లేఖావళి ప్రసార విశేషాలు, వాతావరణ వివరాలు మిగతా అన్ని కార్యక్రమాలకన్నా బాగున్నాయి'.

— ఆర్.వి.ఎస్. శాస్త్రి(గుంటూరు)

మయూరంలా వుంది. ఆద మరిచి పరిసరాలు తిలకిస్తున్న సునీత స్కూటర్ జర్క్ ఇవ్వటంతో ప్రసాద్ భుజం పట్టుకుంది గబుక్కున క్షణంలో సగం సేపు స్కూటర్ పెను గాలిలో లేత మొక్కలా వూగింది.

"ఏమయింది?" ఖంగారుగా అడిగింది సునీత.

"ఏమో! ఈ వేళ నీ చెయ్యితగలగానే షాక్ కొట్టిందనుకో"

"ఏయ్! అలా మాట్లాడితె చక్కిలి గింతలు పెడ్తాను."

"పెట్టి చూడు ఏమవుతూందో!"

"ఎమౌతుందేం?"

"మనిద్దరం సరాసరి సముద్రంలోకి దొర్లుకుంటూ వెళ్తాం. ఉప్పు నీటి జలకాలు."

ఆ రోజు కాలం విహంగంలా ఎగిరి పోయింది. చేపల వాళ్ళ పడవలో ఒకతనికి డబ్బులిచ్చి సముద్రం లోకి షికారుకెళ్ళారు. అలలతో ఆడుకున్నారు. మధ్యాహ్నం బీచిలో వున్న పడవల మధ్య నీడలో కుర్చుని ఇద్దరిలంచ్ బాక్సులల్లో వున్నది పంచుకుని తిన్నారు. కబుర్లకి అంతే లేదు. సాయంత్రం మవుతుండగా హఠాత్తుగా సునీత అంది. "ప్రసాద్! పెద్దనాన్న నాకొ సంబంధం తెచ్చాడు మొన్న"

ప్రసాద్ మూగగా సునీత వైపు చూస్తుండి పోయాడు. చాలా సేపటికి అన్నాడు "సునీతా! నేనో మాట చెప్తాను వింటావా?"

ప్రసాద్ చెప్పింది వింటూ మూగపోవటం ఈ సారి సునీత వంతయింది. ఆమె ముఖంలో భయం, సందేహం సంఘర్షణ కలగా పులగంగా కదలాడు తున్నాయి. అమె చెయ్యి మీద చెయ్యి వేస్తూ చివరిగా అన్నాడు "సున్నీ! నీవు బాగా ఆలోచించుకుని చెప్పు. నీమనసేమిటో నీకేం

కావాలో అర్థం చేసుకునే శక్తి నీకుందనే అనుకొంటున్నాను. ఖంగారేం లేదు. కావలసినంత టైం తీసుకో! ఇక వెళ్దాం పద'' ఇసుక దులుపు కుంటూ లేచాడు.

తిరుగు ప్రయాణం మౌనంగా సాగింది. సునీత ఇంటికి ఫర్లాంగు దూరంలో విడిపోయారు. వెళ్ళేటప్పుడున్న ఉత్సాహంలో సగం కూడా లేదప్పుడు! పరధ్యానంగా నడుస్తూ ఇల్లు చేరుకుంది సునీత.

దాదాపు నెల రోజుల తర్వాత!

పగలు ఒంటి గంట ప్రాంతంలో కాలింగ్ బెల్ చప్పుడుకి తలుపు తీసి కమలమ్మ ప్రసాద్ సునీతలని చూసి ఆశ్చర్యపోయింది. ''ఏమిటివాళ ఇంత తొందరగా వచ్చేశారు? అసలు మీరిద్దరూ ఎక్కడ కలిశారు?

సునీత భయం భయంగా ప్రసాదు వంక చూసింది. నిశ్చింతగా వుండ మన్నట్లు చూశాడామె వంక ప్రసాదు. ఇద్దరు లోపలికి నడిచాక తలుపు మూస్తూ అంది కమలమ్మ

''పదండి భోంచేద్దురు గాని! నాన్నగారు కూడ ఇప్పుడే వచ్చారు.

భోజనాలయ్యాక కమలమ్మ డైనింగ్ టేబుల్ శుభ్రం చేస్తుంటే అన్నాడు ప్రసాదు. అమ్మా! ఒక్కసారి అలా కూర్చో నీకో మాట చెప్పాలి. నాన్నగారు మీరు కూడ!''

కమలమ్మ కొడుకు వంక ఆశ్చర్యంగా చూస్తూ కుర్చీలో కూలబడింది. శ్రీనివాసరావు కూడా తన గది లోకి వెళ్ళ బోతున్నవాడు తిరిగి వచ్చి కూర్చున్నాడు.

ప్రసాదు నెమ్మదిగా అన్నాడు.'' అమ్మా! నాన్న! నేను సునీత పెళ్ళి చేసుకున్నాము.''

నీలాకాశంలోంచి నిర్మల తటాకంలోకి పిడుగు పడ్డట్టయింది. వంచిన సునీత తల మరింత వంగి పోయింది. యుద్ధానికి సిద్ధపడుతున్నట్లు కూర్చున్నాడు ప్రసాదు.

కమలమ్మే ముందు మాట్లాడింది. ఆవిడకి మాటలు తడబడుతున్నాయి. ''మీకేం పోయే కాలం?... వావి వరుస ఒళ్ళు పై మరచి పోయి.... రేపట్నుంచీ అసలు తలెత్తుకుని... సిగ్గు బిడియం... ఎంత పాపం...

అమ్మా! ఎందు కలా ఆవేశ పడి పోతావు? ఇందులో మేమంత సిగ్గు పడాల్సిన పని ఏం చేశాం?

''ఇంకా ఏం చేశామని అడుగుతున్నావా? అన్నా చెల్లెళ్ళు పెళ్ళి చేసుకోవటం ఎక్కడన్నా వుందా? అవ్వ!''

ఎక్కడా లేదు కదా అని చెయ్యకూడదన్న రూలేమీ లేదు కదమ్మా! అయినా మేమేమీ స్వంత అన్నా చెల్లెళ్ళం కాదు. కనీసం పిన్ని నువ్వు ఒక్క తల్లి బిడ్డలు కూడా కాదు. వరుస కలిసినంత మాత్రాన మనసులో భావని వుండాలని లేదే! సునీత నేనెప్పుడూ చెల్లెలా చూడలేదు. సునీత నన్ను అన్నా అని పలువ లేదు. అన్నగా భావించలేదు. అయినా ఇవన్నీ మనమేర్పరచుకున్న వరసలు కట్టుబాట్లూను. సునీత నీ తమ్ముడి కూతురైతే నాకు భార్య వరుస. చెల్లెలు కూతురైతే చెల్లెలు వరస. చెల్లెలైనా తమ్ముడైనా నీకు తోబుట్టువే కదా! మరి వాళ్ళ బిడ్డల దగ్గర కొచ్చేసరికి వరుసలు మారిపోతాయి, అంతేనా! మేనమామ ఈడైన వాడైతే ఆడపిల్లకి భర్తవుతాడు. పెద్ద వాడయితే ఆయన కొడుకు అదే ఆడ పిల్లకి భర్తవుతాడు. ఈ వరసల కసలు అర్థముందామ్మా!

ప్రసాద్ ఆవేశంగా అడుగుతుంటే కమలమ్మకి ఏమనాలో తోచలేదు. ప్రవాహంలో కొట్టుకు పోతున్న వాడికి గడ్డి పోచ దొరికి నట్లు ప్రసాదు మాటల్లో దొర్లిన ఒక వాక్యాన్ని పట్టుకుంది.

ఒరేయ్ నీ వెధవ వుపన్యాసాలు కట్టి పెట్టు. నీలాగే అందరూ మనం పెట్టుకున్న కట్టు బాట్లే కదా అని విచ్చల విడిగా వ్యవహరిస్తే ఈ ప్రపంచం సర్వనాశన మవుతుందిరా!

అమ్మా! నేనతిక్రమించిన ఈ కట్టుబాటు ఎవరికీ హాని చేసేది కాదు. అనాది నుంచీ అనేక కట్టుబాట్లు అతిక్రమించ బడుతున్నాయి. విధవలు వివాహం చేసుకో కూడదనేది పిల్లలకి పసితనంలోనే పెళ్ళి చెయ్యాలనేది గర్భవిచ్ఛిత్తి చేసుకోరాదనీ, సతీ సహగమనం ఇంకా ఎనెన్నో! ఇవన్నీ మొదట్లో చేదుగా వున్నా, తర్వాత్తరవాత ఆమోదయోగ్యం కాలేదా? వీటన్నిటికీ ఎవళ్ళో ప్రథమ పూజారి కావటానికి సాహసించక పోయినట్లయితే ఇవన్నీ ఇంకా అలాగే కొనసాగుతుండేవి. ప్రస్తుతానికి ఆ పాత్ర నేను నిర్వహిస్తున్నానన్న మాట.

ఒరేయ్! నాకు చెప్పగలవురా ఈ కబుర్లన్నీ! నీవు అడవిలో జంతువుల మధ్య బ్రతకట్లేదు. సమాజంలో వున్నాంరా! రేపట్నుంచీ మిమ్మల్ని, మమ్మల్ని నానా మాటలు అంటూ చెవులు



**లెటర్**

పోస్ట్‌మేన్ ఉత్తరం తెచ్చాడు.

''అమ్మా? చచ్చిపోయిన మా నాన్న నీకు ఉత్తరం రాశాడే...'' అన్నాడు శీను.

లెటర్ మీద తారీకు చూసింది పార్వతి.

''ఇది మీ నాన్నగారు బతికున్నప్పుడు కాంప్ నుంచి రాసింది. ఇప్పుడొచ్చింది'' అంది పార్వతి.

—వై. సూర్యారావు (పెద్దాపురం)

**ఉపకారం**

ARUN



కోరుక్కుంటుంటే అప్పుడు తెలుస్తుంది.

అమ్మా! నా జీవితం నాది ఎవరి కోసమో నేను నాకిష్టం లేని పని ఏదీ చెయ్యను. నేను ప్రేమించే నాకోసం తపించే వ్యక్తిని అర్థం లేని వరసల పేరుతో సమాజం నిష్టూరాలాడుతుందనే భయంతో ఒదులు కోలేను. ఈ రోజు విమర్శించే ఈ జనం, లోకాచారం ప్రకారం మనసులేని పెళ్ళి చేసుకుని బాధ పడుతుంటే వచ్చి ఓదార్చరమ్మా! అసలు ప్రపంచం మొత్తం హిపోక్రైట్స్‌మయం. డబ్బున్న వాడు హత్య చేసినా వాడికి నీరాజనాలిస్తుంది. నేను చేసిన పని తప్పుగా ఎవరైనా భాదించినా, నా డబ్బు హోదా దృష్ట్యా ముఖం మీద నన్ను విమర్శించే ధైర్యం ఎవరికీ వుండదు. నా వెనుక ఎవరేమనుకున్నా నేను లక్ష్యం చేయను. మేం సుఖంగా సంతోషంగా వుండాలని మీరు మాత్రం ఆశీర్వదించండి"

కమలమ్మ మనసు సమాధాన పరచుకోలేక పోయినా కాళ్ళకి నమస్కరిస్తుంటే కాళ్ళు వెనక్కి తీసుకోలేక పోయింది. అయిపోయిన దాన్ని ఎన్ని అని చేసి మార్చటం సాధ్యం కాదు. ఈ విధంగా అనుకొని శ్రీనివాసరరావు సంభాషణ జరుగుతున్నంత సేపూ మౌనంగా వుండి పోయాడు. నమస్కరించి నపుడు ఇద్దరి తలలపై చేతులుంచాడు.

"అమ్మా! జయ పిన్ని దగ్గర కెళ్ళి వస్తాము." మరో సంగ్రామానికి సిద్దపడుతూ ప్రసాదు ముందు దారి తీస్తుంటే దడదడ లాడే గుండెలతో అతణ్ణే అనుసరించింది సునీత.

✱


# పోటీకి గడువు పొడిగింపు

## ఆంధ్రభూమి సచిత్ర వార పత్రిక

## కార్టూనిస్టులకు శుభవార్త!

# కార్టూన్‌ల పోటీ (విడి కార్టూన్‌లు)

కార్టూనిస్టుల కోరికపై ఆంధ్రభూమి సచిత్ర వార పత్రిక కార్టూన్‌ల పోటీని సంక్రాంతికి ఏర్పాటు చేస్తున్నాము. పోటీ గడువును డిసెంబరు 15వరకూ పొడగించాము. కార్టూ నిస్టులు ఉత్సాహంగా పాల్గొని పోటీని జయప్రదం చెయ్యగోర్తాము.

మొదటి బహుమతి రు. 200.

రెండో బహుమతి రు. 150.

మూడో బహుమతి రు. 100.

మరో మూడు కన్సొలేషన్ బహుమతులు ఒక్కొక్కటి రు. 50.

పోటీకి నియమ నిబంధనలు.

* పోటీకి పంపే కార్టూన్‌లు ఏ విషయం మీదనైనా వుండవచ్చు (దీపావళే కానక్కర్లేదు).
* కార్టూన్‌ల సైజు 10X15 సెం.మీ. వుండాలి.
* కార్టూన్‌లు ఇండియన్ ఇంక్‌తోనే వెయ్యాలి.
* కార్టూన్‌ల వెనక అడ్రసు తప్పనిసరిగా వుండాలి.
* పోటీలో ఎంపిక చేసిన (బహుమతిరాని) కార్టూన్‌లను మామూలుగా ప్రచురించే హక్కు మాకుంటుంది.
* పోటీ విషయంపై తుది నిర్ణయం ఎడిటర్‌దే. దీనిపై ఉత్తర ప్రత్యుత్తరాలకు అవకాశం లేదు.
* కార్టూన్‌లు— ఎడిటర్, ఆంధ్రభూమి సచిత్ర వార పత్రిక, 36 సరోజినిదేవి రోడ్, సికింద్రాబాద్ — 3 కు పంపాలి.

**కార్టూన్‌లు మాకు చేరవలసిన ఆఖరు తేదీ డిసెంబరు 15.**